


కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శనివారం 05 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పదితరాలకు కొలమానం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాలన

- **టీజీఈజేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

డిప్యూటీ సీఎం, మధిర శాసనసభలు మల్లు భట్టి విక్రమార్క పాలన పదితరాలకు కొలమానం అవుతారనీ, అయనను నమ్మిన జన జీవితం దేదీప్యమానమై మెరవాలనీ, భట్టి విక్రమార్క చరిత్రలో శకం సువర్ణాక్షరాలతో లిఖించబడాలని ఎస్ టీ ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, టీజీఈజేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు ఆకాంక్షించారు. అమెరికా, జపాన్ పర్యటన విజయవంతంగా ముగించుకుని నేడు సొంత ప్రాంతానికి విచ్చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం అని దేవరకొండ సైదులు కొరియా. శుక్రవారం రాత్రి 9:30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు అధికారుల బృందానికి సైదులు తన అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమాన నేత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలకడానికి శంషాబాద్ విమానాశ్రయానికి ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు. భారీగా తరలి వచ్చారని అది ప్రజల గుండెల్లో భట్టి విక్రమార్క సాధించుకున్న అభిమానం అన్నారు. గత నెల 24న ప్రారంభమైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అమెరికా, జపాన్ దేశాల మిగతా 2లో..

# కేటీఆర్,హరీష్ రావు వారి పద్ధతి మార్చుకోవాలి

- **రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల**



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే కేటీఆర్, హరీష్ రావు విమర్శలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.పదేళ్లు పాలించిన BRS మాటలకే పరిమిత మైందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదనే ప్రజలు ఇంటికి పంపించారని ఆయన తెలిపారు.పది సంవత్సరాల్లో రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ముప్పై వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పరీక్షలు పెట్టి చేతులెత్తేసారని ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే మిగతా 2లో..



# వరద బాధితులకి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం 16,500 అందరికీ ఇవ్వాలి

- **సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ డిమాండ్**






**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మంలో మున్నేరు వరద ముంపున గురైన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన 16,500 వెంటనే వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షునిగా సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ ఆగస్టు 31 వ తారీఖున వచ్చిన వర్షాలకు మున్నేరు వరద ఉప్పొంగి 3 టౌన్ ప్రాంతంలో వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ మోతి నగర్ పెద్దమ్మ తల్లి గుడి పంపింగ్వెల్ రోడ్డు సుందరయ్య నగర్ ఈ ప్రాంతాలన్నీ కూడా వరద ముంపుల గురై ఇంట్లో సామాన్లు మొత్తం టీవీ ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ బట్టలు చదువుకునే పిల్లల పుస్తకాలు ఇంటి డాక్యుమెంట్స్ పిల్లల సర్టిఫికెట్లు అన్నీ కూడా వరద ముంపనకు గురై పనికిరాకుండా పోయినాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పెట్టి అరాకొర సర్వేలు చేసి చాలామంది నిర్వాసితులకు బాధితులకు నష్టపరిహారాన్ని అందించడంలో అధికారులు విఫలమయ్యారు. కావున శుక్రవారం సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో బాధితులకు 16,500 తో పాటు వరదలలో నష్టపోయిన ఆస్తి నష్టానికి 3 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరడం జరిగింది. దానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మరల ఏదైతే వర్ధముంపును గురైన ప్రాంతాలు ఉన్నాయో ఆ ప్రాంతాలకు అధికారులను పంపించి సర్వే చేయించడం జరుగుతుందని మీరు కోరిన డిమాండ్ ఏదైతే ఉందో అది ప్రభుత్వానికి తెలియపరుస్తానని ఆయన సానుకూలంగా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, సిపిఎం ఖమ్మం 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, షేక్ హి, శీలం వీరబాబు,నాయిని నరసింహారావు, సారంగి పాపారావు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బెటి పుల్లయ్య, సిద్ధల రాజు, షేక్ అమీనా, హెచ్ పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదితరాలకు కొలమానం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాలన

(మొదటిపేజీ తరువాయి..)

అధికారిక పర్యటన నేటితో విజయవంతంగా ముగియడం యావత్ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని దేవరకొండ సైదులు అన్నారు. దాదాపు 13 రోజుల పాటు కొనసాగిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విదేశీ పర్యటనకు అమెరికా, జపాన్ దేశాలలో అపూర్వమైన స్పందన లభించిందన్నారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ మైనింగ్ ఎగ్జిబిషన్ మైనెక్స్-2024లో కోమత్సు, హిట్యాచి, క్యాటర్ పిల్లర్ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్పత్తి చేసిన అత్యాధునిక షావెల్స్, డంపర్లు, కంటిన్యూయస్ మైనర్ యంత్రాలు, గనిలో ప్రమాదాలు జరగకుండా చూసే రక్షణ వ్యవస్థలను పరిశీలించారు. ఆధునిక గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పద్ధతులు, బొగ్గు ఉత్పత్తిలో భద్రత, ఆధునిక సాంకేతికతలు పరిశీలించారని అన్నారు.

## కేటీఆర్,హరీష్ రావు వారి పద్ధతి మార్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

ముప్పై వేల మందికి నియామక పత్రాలు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తామని ఒక్క ఇల్లు కట్టించలేదని ఇందిరమ్మ ఇళ్ళు కట్టించేందుకు తమ ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు చెరువులు, కాలువలు, ఆక్రమించినవి కూలగొడతా అని ప్రగల్బాలు పలికారని మీరు చేయలేని పనిని మేము చేసి చూపిస్తున్నామని ఆయన చెప్పారు. మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని చైర్మన్ ను ఏర్పాటు చేసి వెనక్కు తగ్గితే పనిని మేము చేయబోతున్నామని ఆయన అన్నారు. ఉద్యోగులకు మొదటి తారీకు నే జీతాలు ఇవ్వడం తో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం తమదని ఆయన తెలిపారు.%దీ=ూ% ప్రబుత్వ హయాంలో రైతు బంధు పేరుతో 25 వేల కోట్లు దుర్వినియోగం చేశారని మేము వాటిని సరిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రైతులు పండించిన సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ని విమర్శించే అర్హత కేటీఆర్, హరీష్ రావుకు లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారు తమ పద్ధతి మార్చుకోవాలని రాయల నాగేశ్వరరావు హితవు పలికారు.

# శస్త్ర చికిత్సలకు ఎల్ఓసిల మంజూరు

- **ఎంపీ వద్దిరాజు సిఫారసు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ.. శస్త్ర చికిత్స చేయించుకునే స్థోమత లేని ఇద్దరికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాదితులకు చెరో రూ. 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందేలా చేశారు. ఈ మేరకు వారికి ఎల్వోసీ మంజూరు పత్రాలు అందజేసి.. శస్త్ర చికిత్సకు సాయపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ములకలపల్లి మండలం వేపలగడ్డకు చెందిన వై. వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామానికి చెందిన బి. హారికలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వేర్వేరుగా.. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స కోసం వెళితే.. హైదరాబాద్ కు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు నిమ్స్ ఆసుపత్రిలో సంప్రదించడంతో.. శస్త్ర చికిత్స చేయాలని అందుకు భారీగా ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో ఆ కుటుంబాలు వైద్య సాయం కోసం ఖమ్మంలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంప్రదించారు. ఎంపీ రవిచంద్ర సిఫారసు మేరకు.. తెలంగాణ ప్రభుత్వం చెరో రూ. 2 లక్షలను మంజూరు చేస్తూ.. ఎల్వోసీలు జారీ చేసింది. వీటిని ఎంపీ రవిచంద్ర కార్యాలయ సిబ్బంది బాధితులకు అందజేశారు.

## ఆరోగ్యమాత చర్చిలో వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :** పాల్వంచ పట్టణం పరిధిలోని ఆరోగ్యమాత చర్చిలో పెంచికల సుధాకర్ కుమారునికి డెకరేటర్ కొట్టి రవి కుమార్తెకు శుక్రవారం వివాహం జరిగిన సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాలశ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ పట్టణం పరిధిలోని గట్టాయి గూడెం నివాసి పట్టా వీర కుమార్ కుమారుని మొదటి పుట్టిన రోజు సందర్భంగా కొత్వాల పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎస్ వీ అర్ కే ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, చింతా నాగరాజు, బూర్గుల విజయభాస్కర్, పైడిపల్లి మహేష్, బాయమ్మతదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



**కెరటం న్యూస్ ప్రతినిధి 4 దుమ్ముగూడెం:** భద్రాచల దివ్య క్షేత్రం అనుబంధ ఆలయం పర్ణశాల సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహెూత్సవముల సందర్భంగా శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించారు సాయంత్రం నాలుగు గంటలకు కుంకుమార్చన నిర్వహించారు . దసరా నాటి వరకు కుంకుమార్చన నిర్వహించబడతాయని ఆసక్తిగల భక్తులు పాల్గొనవచ్చునని ఆలయ అధికారులు తెలిపారు. శుక్రవారం జరిగిన కుంకుమార్చనలో ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, నరసింహాచార్యులు, శ్రీరంగమ్ వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలి: కెవిపిఎస్ డిమాండ్



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: గత ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ కార్యదర్శి సిరపంగి కిరణ్ కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ దళితులపైన కుల వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని, వీటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వాలు, పోలీసులు సరిగా పట్టించుకోకపోవడంతో దళితులపైన దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని వారు విమర్శించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2న ఏర్పడి జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని వారు తెలిపారు. అనంతరం కెవిపిఎస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షకార్యదర్శులుగా ఒట్టిపోగు సైదులు, సిరపంగి కిరణ్ లతో పాటు మరో 12మందితో గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పల్లెకంటి విల్సన్, కెవిపిఎస్ గ్రామ నాయకులు మంద నాని, ఎల్లంకి నాగేశ్వరావు, ఒట్టిపోగు ఏసు, గద్దల కుమారి, మంద బుజ్జి, జములమ్మ, వెంకట్, గద్దపల్లి ప్రభాకర్, యాకోబ్, రవి, గద్దల శాంతారావు, మేకల రాజా లతో గ్రామ నూతన కమిటీ ఎన్నికయ్యింది.

## ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నికలు



కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి : కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టత్మక మైన టి ఎన్ జి ఓస్ కల్లూరు యూనిట్ ఎన్నికలకు జి.భాస్కర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా కొత్త పెద్ద పుల్లయ్య , కార్యదర్శిగా జి. విజయ్ కుమార్, కోశాధికారిగా వి. వెంకటరమణ, తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్షులు పొట్లపెంజార రామయ్య, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బజ్జూరి వెంకటేశ్వరరావు, జి రామారావు బాలకృష్ణ ,భద్రమ్మ ,చార్లెస్, శ్రీకర్ ,రోజా కరుణకుమారి, పద్మ జయకుమారి విజయలక్ష్మి కల్లూరు యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విజయదశమి దసరా బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# సిరిపురం గ్రామంలో సౌర విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి కె. వరుణ్ రెడ్డి రాష్ట్రంలో కరెంటు సమస్యల పరిష్కారానికి సౌర విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తుందని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి జి ఎన్ పి డి సి ఎల్) సిఎండి కే. వరుణ్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ పరిధిలోని సిరిపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ గా సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తో కలిసి శుక్రవారం సిరిపురం గ్రామంలో సిఎండి కే వరుణ్ రెడ్డి గారు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులకు సౌర విద్యుత్ వ్యవస్థ గురించి అవగాహన కల్పిస్తూ వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. గృహాలకు, వ్యవసాయ పంపుసెట్ లకు సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలో మధిర నియోజకవర్గంలోని సిరిపురం గ్రామంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైనటువంటి కొండారెడ్డిపల్లి గ్రామాన్ని కూడా సౌర విద్యుత్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైనట్లు తెలిపారు. సిరిపురం గ్రామంలో ప్రస్తుతం విద్యుత్ సంస్థ అధికారులు, సిబ్బంది ఇల్లు, పొలాల్లో సౌర విద్యుత్ ఏర్పాట్లపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. గృహ వాణిజ్య అవసరాలతో పాటు రైతులకు ఉచిత సౌర విద్యుత్ పంపు సెట్లు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి పల్లెలోనూ ప్రభుత్వము అమలు చేస్తుందన్నారు. సిరిపురం గ్రామంలో విద్యుత్ శాఖ చేపడుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఏ. సురేందర్ గారు, వైరా డిఈ హీరాలాల్ ,మధిర ఏడిఈ అనురాధ,రూరల్ ఏఈ కె. నాగేశ్వరరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో 'ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకం

ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్: తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య పర్యవేక్షణలతో ఖమ్మం జిల్లాలోని ప్రముఖుల వ్యాసాలతో త్వరలో ఖమ్మం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక సంకలనాన్ని తీసుకరానున్నట్లు కోర్ కమిటీ కన్వీనర్, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కోర్ కమిటీ ఏర్పడినట్లు తెలిపారు. కన్వీనర్‌గా పురిమళ్ల సునంద, సభ్యులుగా సయ్యద్ షఫీ, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం జిల్లా నైసర్గిక స్వరూపం, ప్రాచీన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, పర్యాటక ప్రదేశాలు, పురాతన దేవాలయాలు, సాగు, తాగునీటి వనరులు, వ్యవసాయం-అనుబంధ పరిశ్రమలు, అడవులు, పారిశ్రామీకరణ, విద్యా, వైద్య రంగం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జిల్లా పాత్ర, జిల్లా అభివృద్ధిలో రాజకీయ నాయకుల పాత్ర, మహిళాభ్యుదయం, సాహిత్యాభివృద్ధి తదితర అంశాలపై ఈ పుస్తకంలో వ్యాసాలుంటాయని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని ప్రముఖులతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు సునంద తెలిపారు.

# ఏకగ్రీవంగా టిఎన్‌జిఓస్ వైరా యూనిట్ ఎన్నికలు

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టి ఎన్ జి ఓస్ వైరా యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిస్టాత్మక మైన టి ఎన్ జి ఓస్ వైరా యూనిట్ ఎన్నికలకు గుర్రం ధనలక్ష్మి గారు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా తన్నీరు ప్రవీణ్, కార్యదర్శిగా దొండ అన%శీ%తరాములు, కోశాధికారిగా గుగులోత్ వాల్య , తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన న్యూటన్ కార్యవర్గాన్ని జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్ష కార్యదర్శులు



పొట్టపెంజార రామయ్య, గంగవరపు బాలకృష్ణ, సభ్యులు జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బి రాములు, ఆశాజ్యోతి వైరా యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు సంపూర్ణంగా అమలు చేయడం లేదని...

# డిఇఓ ఆఫీసు ఎదుట నిరసన ధర్నా

### దద్దరిల్లిన ఖమ్మం డి.ఈ. ఓ ఆఫీస్

**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దసరా సెలవులను సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ ఈరోజు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ ) కార్యాలయం ముందు టి పి టి ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మకు వినతి పత్రం ఇస్తూ, రామారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ, దసరా పండగలకు అక్టోబర్ 2వ తారీకు నుండి 14 వ తారీకు వరకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులను యాజమాన్యాలు సంపూర్ణంగా అమలు చేయటం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం సమర్పించారు. ఈరోజు నుంచి ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూల్స్ దసరా సెలవులు ఇవ్వాలని ఇవ్వనట్లయితే,డీఈఓ ఇంటి ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు .ముందుగా డీఈఓ రూమ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ గారు మాట్లాడుతూ శుఎ నుంచి ఏ ప్రైవేట్ స్కూల్స్



సెలవుల్లో స్కూల్ నడిపిన అట్టి స్కూల్ పైన శాఖపరమైనచర్యలతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధిస్తామాని జనం సమక్షంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు చౌహాన్ చౌదరి, జి. నాగరాజు , బి.కోటేశ్వరరావు సురేషు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల టియు డబ్ల్యూ జె ఐజేయు యూనియన్ గౌరవసలహాదారులు కందునూరి ఈశ్వర్ లింగం, కవిత దంపతుల కుమారుడు చి: లెనిన్ గౌడ్ నిశ్చయ తాంబూలాలా కార్యక్రమంలో పాల్గొన్ని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలూ రావూరి వెంకట రామయ్య సురపురెడ్డి వెంకట్ రెడ్డి తాళ్లపల్లి కృష్ణ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ గౌడ కుల సంఘం నాయకులు తొడీటి విజయ రాముడు గౌడ్ మంద రవి గౌడ్ కొత్త కొండ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొర్ర సక్రు తండాలో యువకుడి అదృశ్యం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీ లోని బొర్ర సక్రు తండాలో బానోత్ సాయి అనే యువకుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది పోలీసుల కథనం ప్రకారం పుల్లూరు గ్రామపంచాయతీ లోని బొర్రా సక్రు తండా గ్రామానికి చెందిన బానోత్ పద్మ శుక్రవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి తన చిన్న కుమారుడైన బానోత్ సాయి (21) సంవత్సరాలు తేదీన 01.10.2024 న మధ్యాహ్నం 2 గంటల లకు మిర్చి మరియు పత్తి తోటకు పురుగులు మందులు తీసుకొస్తానని చెప్పి మోటార్ సైకిల్ పై ఖమ్మం వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని చుట్టుపక్కల మరియు బంధువులలో ఇళ్లలో వెతికినా తన కుమారుడి ఆచూకీ నేటికీ లభ్యం కాలేదని ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు..

## జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళా గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్న పోలీస్ శాఖ..






**కెరటం న్యూస్ గార్ల ప్రతినిది :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐ.పీ.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ వారు మెగా జాబ్ మేళా అక్టోబర్ 8 వ తేదీన మంగళవారం రోజున మహబూబాబాద్ నందు దాదాపుగా 40 కి పైగా కంపెనీలు, 2000 పైచిలుకు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని గార్ల మండలంలోని నిరుద్యోగులకు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గార్ల పోలీస్ సిబ్బంది గార్ల మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో వాహనాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రతి సెంటర్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గార్ల మండల పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, శ్రీనివాస్, సిరాజ్ పాష, హెూంగార్డ్ రాము తదితరులు పాల్గొన్నారు..